News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 03 | సంచిక :10 | ఖమ్మం | శుక్రవారం ఫిబ్రవరి 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణ 'రైజింగ్'ని ఎవరూ ఆపలేరు



- ప్రపంచస్థాయి నగరాలతోనే హైదరాబాద్ పోటీ
- ఏడాదిలోనే అత్యధిక పెట్టుబడులు రాబట్టాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ని ప్రారంభించిన సీఎం




తెలంగాణతో పాటు హైదరాబాద్ మహానగరం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు రాబట్టామని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ని ఎవరూ ఆపలేరని ఉద్ఘాటించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముంబయి, దిల్లీ, చెన్నై, బెంగళూరులతో కాకుండా ప్రపంచస్థాయి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఈ విషయాన్ని నేను మొదట్లో ప్రస్తావించినప్పుడు అదో పెద్ద కలగా కొందరు కొట్టిపారేశారు. డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్ర బిందువుగా మారిందని ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది.

**సమర్థంగా బయోఏషియా సదస్సు..**

లైఫ్ సైన్సెస్‌లో అగ్రగామిగా ఉన్న ఆమ్‌జెన్‌ను రాష్ట్రానికి ఆహ్వానించాం. అంతర్జాతీయ స్థాయి 'బయో ఏషియా' సదస్సును సమర్థంగా నిర్వహించాం. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో సుమారు 60 దేశాల్లో విస్తరించి.. 2.2 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్‌లో 2007లో ప్రారంభమైనప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగింది. ఇప్పుడు అంతర్జాతీయస్థాయి మౌలిక సదుపాయాలతో 3.2 లక్షల చదరపు అడుగుల స్థలంలో సుమారు 5 వేల మందికి ఉపాధి కల్పించే కొత్త క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషకరం" అని అన్నారు.

**టెక్నాలజీ అంటేనే హైదరాబాద్ వైపు చూసేలా చేస్తాం: శ్రీధర్‌బాబు**

"కాంగ్రెస్ హయాంలోనే ఐటీ రంగం అభివృద్ధి చెందింది. ఇందుకు 1992లోనే పునాది పడింది. అప్పట్లో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఐటీ రంగం అభివృద్ధికి మార్గనిర్దేశం

వివరాలు 2లో..





# ఐక్యత కోసం మహాయజ్ఞం

## కుంభమేళాపై ప్రధాని మోదీ



- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలంటూ భక్తులకు విజ్ఞప్తి
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారన్న ప్రధాని

యూపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కుంభమేళా శివరాత్రితో ముగిసింది. ఈ 45 రోజుల వేడుకలో 66 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో స్నానమాచరించారు. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ముగిసిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం సోషల్ మీడియాలో స్పందించారు. 'ఐక్యత కోసం మహా యజ్ఞం పూర్తయిందని' ఆయన పేర్కొన్నారు. భక్తులు తమ తీర్థయాత్రలో ఎదుర్కొన్న అసౌకర్యాలకు ఆయన క్షమాపణలు కూడా తెలిపారు. కుంభమేళా విశేషాలను తన బ్లాగ్‌లో రాసిన ప్రధాని.. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదని వివరించారు. మహా కుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నట్లు పోస్ట్ చేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఐక్యతా మహాకుంభమేళాలో మొత్తం 45 రోజుల పాటు జరిగిన ఈ ఒక్క పండుగ కోసం 140 కోట్ల మంది దేశప్రజలు విశ్వాసంతో

వివరాలు 2లో..

# చంద్రబాబు నాయుడును కలిసిన పీటీ ఉషా

- 2029లో జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశమివ్వాలని కోరిన సీఎం
- క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు వెల్లడి
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రం కోసం మద్దతు కోరినట్లు తెలిపిన చంద్రబాబు

వివరాలు 2లో..



# సొరంగంలో 'బహుముఖ' వ్యూహం

- 120 మీటర్ల పొడవు.. 1,500 టన్నుల బరువున్న టీబీఎంను ముక్కలుగా కోస్తున్న నిపుణులు
- లోకో రైల్ వ్యాగన్లలో వ్యర్థాల తరలింపు
- ఉపరితలంపై నుంచి ఎన్‌ఆర్‌ఎస్‌ఏ, జీఎస్‌ఐ నిపుణుల స్కానింగ్
- భూమి పొరల అమరికపై పరిశీలన




శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్‌ఎల్‌బీసీ) సొరంగం పైకప్పు కూలిన ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించడంతోపాటు సహాయచర్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బహుముఖ వ్యూహం అమలు చేస్తోంది. బుధవారంతో పోల్చితే గురువారం నాటికి సహాయ చర్యల్లో వేగం పుంజుకుంది. సొరంగంలో కూరుకుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)ను గ్యాస్ కట్టర్లతో ముక్కలుగా కత్తిరించే ప్రక్రియను ప్రారంభించారు. పనుల్లో వేగం పెంచేందుకు ప్లాస్మా కట్టర్లను సైతం వాడాలని నిర్ణయించారు. కట్టర్‌తో కూడిన టీబీఎం మొత్తం 140 మీటర్ల పొడవుంది. అందులో టీబీఎం ఒక్కటే 1,500 టన్నుల బరువుతో... రెండు ప్లాట్‌ఫాంలుగా 120 మీటర్ల పొడవుంది. ప్రమాదం

వివరాలు 2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్



- ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు
- ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్
- ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు

వివరాలు 2లో..

# 9 గంటల పాటు పోసాని కృష్ణమురళిని ప్రశ్నించిన పోలీసులు



- ఓబులవారిపల్లె పీఎస్‌లో పోసానిని విచారించిన పోలీసులు
- ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో విచారణ
- రైల్వేకోడూరు కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచిన పోలీసులు

వివరాలు 2లో..

# శ్రీశైలం, నాగార్జున సాగర్ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి


## ఏపీ, తెలంగాణలకు కేఆర్ఎంబీ




- తాగునీటికి మొదటి ప్రాధాన్యతను ఇస్తూ పంటలను దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- వినియోగ మట్టానికి 60 టీఎంసీలకు పైగా నీరు ఉందని వెల్లడి
- ఉన్న కొద్ది నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచన

వివరాలు 2లో..

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్



## అత్యధికంగా పెద్దపల్లిలో పోలింగ్..

- 2 టీచర్స్, 1 గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక
- ఉత్సాహంగా ఓట్లేసిన టీచర్లు

వివరాలు 2లో..

# రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం



- మెట్రో రెండో దశ ప్రాజెక్టును కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ
- ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని కిషన్ రెడ్డి సవాల్
- రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్న కిషన్ రెడ్డి

వివరాలు 2లో..

# తెలంగాణ 'రైజింగ్'ని ఎవరూ ఆపలేరు

- మొదటి పేజి తరువాయి

చేసింది. ఆ స్ఫూర్తితోనే హైదరాబాద్‌ను ఐటీ రంగంలో మరింత ముందుకు తీసుకెళ్తాం. టెక్నాలజీ అంటేనే హైదరాబాద్ వైపు చూసేలా చేస్తాం. ఆ దిశగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. స్కిల్లింగ్, రీస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామ్యం కావాలి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీలకు రాష్ట్రాన్ని కేంద్రంగా మారుస్తాం. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించనున్నాం. ఇందుకు స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ దిగ్గజ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఈవో, ఎండీ విజయ్‌కుమార్, డిజిటల్ బిజినెస్ గ్లోబల్‌హెడ్ పవన్ వాడపల్లి తదితరులు పాల్గొన్నారు.

**త్వరలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ..**

తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని మేం ప్రకటించినప్పుడు అది అసాధ్యమని చాలామంది అన్నారు. వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ మేం అధికారంలోకి వచ్చాక రెండుసార్లు చేసిన దావోస్ పర్యటనల్లో రూ.40వేల కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని త్వరలోనే అందుకుంటాం.

# సొరంగంలో 'బహుముఖ' వ్యూహం

- మొదటి పేజి తరువాయి

కారణంగా దీనిపై భారీగా బురద, మట్టి, రాళ్లు పేరుకున్నాయి. వీటిని తొలగిస్తూనే యంత్రాన్ని ముక్కలుగా కోస్తున్నారు. అదేసమయంలో 12వ కిలోమీటరు నుంచి సొరంగంలో మేటవేసిన బురద, నీళ్లు, రాళ్లు, వ్యర్థాలను తొలగిస్తున్నారు. బీఆర్‌వో, నేవీ, ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్, వివిధ ప్రైవేటు నిర్మాణ సంస్థలు ఈ సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి. రైల్వేశాఖ సైతం ఒక బృందాన్ని పంపించింది.

**కష్టతరంగా వ్యర్థాల మోత**

సొరంగం నుంచి బురద, రాళ్లు, పైపులు, ఇనుప సామగ్రిని లోకో రైల్ వ్యాగన్లలో నింపి బయటకి పంపుతున్నారు. వాటిని కన్వేయర్ బెల్టుపై తరలిస్తే అది తెగిపోయే ప్రమాదముందని నిర్మాణ సంస్థ చెబుతోంది. బురద తొలగింపు చేపడుతున్న ప్రాంతం నుంచి దాదాపు 300 మీటర్ల దూరంలో లోకో రైల్ ఉంది. దీంతో వ్యర్థాలను తొలగించడం ఒక ఎత్తు అయితే... అక్కడి వరకు మోసుకురావడం మరింత భారంగా మారింది. ఎక్కువ బరువున్న టీబీఎం విడిభాగాల కటింగ్‌కు, తరలింపునకు అదనంగా నైపుణ్యమున్న సిబ్బంది, కార్మికులు అవసరమని గుర్తించి.. సింగరేణి కార్మికులను తీసుకురావాలని గుర్తించారు. ఇప్పటికే పలువురు పనిచేస్తుండగా మరొక యూనిట్‌ను రప్పించనున్నారు. హైడ్రా సిబ్బందిని సైతం రంగంలోకి దింపనున్నారు.

**భూ ఉపరితలాన్ని స్కాన్ చేసి...**

సొరంగంలో శ్రమిస్తున్న రక్షక దళాలకు భూ ఉపరితలం నుంచి ఎటువంటి సాయం చేయవచ్చనే కోణంలోనూ అన్వేషణ జరుగుతోంది. ఈ మేరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఏ), నేషనల్ జియోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ), జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) సంస్థల నిపుణులు సంయుక్తంగా ఉపరితలం పై నుంచి సొరంగాన్ని స్కాన్ చేశారు. సొరంగంలో దుర్ఘటన చోటుచేసుకున్న స్థానాన్ని ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గుర్తించారు. అనంతరం భూమి పొరల అమరిక (స్ట్రాటా) ఆధారంగా లోపల చిక్కుకున్న వారిని గుర్తించడానికి మళ్లీ స్కాన్ చేయనున్నారు. ఎన్‌జీఆర్ఐ, జీఎస్ఐ బృందాలు నల్లమల అటవీ ప్రాంతంలో సొరంగం ఉన్న భూ ఉపరితలానికి వెళ్లి, అక్కడ పరిస్థితిపై సర్వే ప్రారంభించారు.

**రంగంలోకి రైల్వే నిపుణుల బృందం**

టీబీఎం శిథిలాలను తొలగించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ విన్నపంతో రైల్వేశాఖ రంగంలోకి దిగింది. ద.మ.రైల్వే జోన్ ప్రత్యేక నిపుణులతో రెండు బృందాలను నియమించింది. మొదటి బృందం గురువారమే స్థలానికి చేరుకుంది. డివిజినల్ మెకానికల్ ఇంజినీరు ఎస్.మురళి నేతృత్వంలో సికింద్రాబాద్, లాలాగూడ, రాయనపాడు వర్క్‌షాప్‌ల నుంచి ఒక సెక్షన్ ఇంజినీర్, 13 మంది వెల్డర్లు, ఇద్దరు టెక్నీషియన్లు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయ చర్యలు చేపట్టారు. శుక్రవారం రెండో బృందం వెళ్లనుంది.

**నిత్యం రెండుసార్లు మంత్రి ఉత్తమ్ సమీక్ష**

సహాయచర్యలపై రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షిస్తున్నారు. గురువారం నాటి సమీక్షలో.. బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని, వ్యయానికి వెనకాడవద్దని నిపుణులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సొరంగానికి పక్క నుంచి మరో మార్గం తవ్వే అంశాన్ని పరిశీలించాలని సూచించినట్లు గుర్తుచేశారు. కానీ వదులుగా ఉండే భూమి పొరల (షీర్‌జోన్) కారణంగా దుర్ఘటన జరిగిన చోట మరోసారి పైకప్పు కూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు.

**తొమ్మిదిసార్లు పరిశీలించి వచ్చిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం**

బీఆర్‌వో మాజీ అదనపు డైరెక్టర్ పురుషోత్తం, కర్నల్ పరిక్షిత్ మెహ్రాలు బుధ, గురువారాల్లో సొరంగంలో కట్టర్ ఉన్న ప్రదేశానికి వెళ్లి వచ్చారు. వారిచ్చిన సూచనల మేరకు సహాయచర్యల్లో వేగం పెంచారు. టీబీఎంను ముక్కలుగా విడదీసి బయటకు తరలిస్తేనే పూర్తిగా లోనికి చేరుకోవడానికి మార్గం ఏర్పడుతుందని వీరు సూచించారు. సొరంగాల తవ్వకంలో కీలకమైన కట్టర్‌ను ఈ టీబీఎం ముందుకు నడిపిస్తుంది. రైల్ ట్రాక్‌పైన నెమ్మదిగా ముందుకు కదులుతుంది. ఆపరేటర్ టీబీఎం నుంచే కట్టర్‌ను నడిపిస్తారు. తవ్వకం పూర్తయిన ప్రాంతంలో సిమెంట్ సెగ్మెంట్లు, కాంక్రీట్, రాడ్లను ఏర్పాటు చేయడం కూడా టీబీఎం నుంచే చేపడతారు. అందుకే ఈ యంత్రాన్ని పటిష్ఠమైన ఇనుముతో రెండు ప్లాట్‌ఫాంలతో తయారు చేస్తారు. ఈ కారణంగానే సొరంగంలో దీన్ని కత్తిరించడం చాలా కష్టంగా మారిందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న నేతృత్వంలోని బృందం ఇప్పటికే తొమ్మిదిసార్లు లోనికి వెళ్లి వచ్చింది. అందులోని సభ్యులు తమ అనుభవాలను సహాయక బృందాలకు వివరిస్తున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ సహాయచర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

:తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి గంటలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. 4 గంటల లోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం ఇచ్చారు. పెద్దపల్లిలో అత్యధికంగా 77.95 శాతం పోలింగ్ నమోదైంది. నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 90 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఉదయం నుంచి పోలింగ్ లో టీచర్లు భారీగా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలింగ్ 80 శాతం దాటింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా 80 శాతం దాటింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్‌లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నల్గొండ అర్జాల బావి దగ్గర స్ట్రాంగ్ రూంలకు బ్యాలెట్ బాక్సులు తరలించారు. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందగొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు క్యూ కట్టారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఒకట్రెండు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లతో పాటు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 15 జిల్లాలకు ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులను బుధవారం డిస్ట్రిబ్యూట్ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు స్పెషల్ క్యాజువల్ లీవ్ వర్తించే విధంగా వెసులుబాటు కల్పించారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీల్లో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు అనుమతి, వెసులుబాటు ఇవ్వడం గమనార్హం.మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 3,55,159 మంది ఓటర్లు ఉండగా, ఈ స్థానంలో 56 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే పోటీ నెలకొంది. ఇక మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ –టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ ఉంది.

# ఆర్థిక వ్యవస్థకు ఆలంబన

- మొదటి పేజి తరువాయి

ఇందుకు సింహభాగం కేటాయింపులు ఉంటాయి. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాల్సి ఉన్నందున కేంద్ర సాయంతో చేపట్టే ఈ పథకానికి నిధులు దక్కనున్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, మధ్యాంధ్రలోని కరవు ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు సాగు, తాగు నీరందించే సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు ఉంటాయి.

**సూపర్‌సిక్స్‌లో ప్రధాన అడుగులు**

ఎన్నికలకు ముందు.. సూపర్‌సిక్స్ పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కూటమి హామీ ఇచ్చింది. ఇప్పటికే కొన్ని పథకాలు అమలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 'తల్లికి వందనం' పేరుతో చదువుకుంటున్న పిల్లల తల్లులకు ఆర్థికసాయం చేయనున్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఈ సాయం అందుతుంది. మే నెలలో ఈ పథకం అమలుచేస్తామని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారు. మరోవైపు 'అన్నదాతా సుఖీభవ' కింద రైతులకు రూ.20వేల ఆర్థికసాయం అందించనున్నారు. కేంద్రం రూ.6వేలు ఇస్తే రాష్ట్రప్రభుత్వం రూ.14వేల వరకు ఇస్తోంది. దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లు ఇవ్వనున్నారు.

**విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట**

ప్రస్తుత బడ్జెట్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాలకు భారీగా నిధులు కేటాయించనున్నారు. వ్యవసాయరంగంలో వైకాపా ప్రభుత్వంలో రైతులకు ఉపకరణాలేవీ అందించలేదు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అవసరమైన సామగ్రి అందించేందుకు సిద్ధమవుతోంది. రుణసంక్షోభంలో చిక్కుకున్న రైతులను ఆదుకునేందుకు రూ.100 కోట్లతో ప్రత్యేకనిధి ఏర్పాటు చేస్తారు. వైద్యరంగానికి కేంద్రం నుంచి కొన్ని పథకాల పరంగా సాయం అందే అవకాశం ఉంది. మరోవైపు కేంద్ర ప్రాయోజిత పథకాలను అన్నింటినీ గాడిలో పెట్టారు. ఆ పథకాలకు 40% రాష్ట్ర వాటా నిధులు కేటాయించనున్నారు. ఆ పథకాలు అమలైతే జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికకు కేటాయింపులు ఉంటాయి. స్వయం ఉపాధి పథకాలు, వాటిలో రాయితీలు, యూనిట్ల స్థాపనకు వీలుకల్పించే కార్యక్రమాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఉంటుంది.

**కరవు ప్రాంతాల ప్రాజెక్టులకు పెద్ద పీట**

పోలవరంతో పాటు వెలిగొండ ప్రాజెక్టుకూ ప్రాధాన్యం ఉంటుంది. హంద్రీనీవా సుజల స్రవంతి, కుప్పం బ్రాంచి కాలువ, వంశధార, వంశధార నాగావళి అనుసంధానం, చింతలపూడి ఎత్తిపోతల, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వనున్నారు. ప్రధానంగా గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా డెల్టాల ఆధునికీకరణపైనా దృష్టి సారిస్తారు.

**తొలిసారి బడ్జెట్ పుస్తకాల ముద్రణ బంద్!**

బడ్జెట్(2025–26) సందర్భంగా రాష్ట్ర ఆర్థికశాఖ కొత్త సంస్కరణ తీసుకువస్తోంది. ప్రస్తుత బడ్జెట్ పుస్తకాల ముద్రణకు స్వస్తి పలికింది. ఆ వివరాలన్నింటినీ పెన్‌డ్రైవ్ రూపంలో సభ్యులకు, మీడియాకు ఇవ్వనుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రసంగం చేస్తారు. సభలో బడ్జెట్ చదివే సమయంలో సభ్యులు చూసుకునేందుకు వీలుగా ఆ ప్రసంగం పుస్తకం ఒక్కటే ముద్రించి సభ్యులకు, మీడియాకు అందించాలని నిర్ణయించారు. బడ్జెట్‌కు సంబంధించి ఇతరత్రా అనేక వివరాలు సుమారు 28 రకాల పుస్తకాలు ముద్రించేవారు. వీటితో పాటు ప్రతి ప్రభుత్వశాఖ తన మంత్రిత్వశాఖ అంశాలతో పుస్తకాలు వెలువరించేవి. బడ్జెట్ డిమాండ్లు, గ్రాంట్లు, బడ్జెట్ స్వరూపం అన్న పేరుతో ఆ శాఖ కేటాయింపులు ఒక పుస్తకం, అప్పటి వరకు ఆ ప్రభుత్వశాఖ సాధించిన ఫలితాలతో ఒక పుస్తకం ముద్రించేవారు. పైగా అవి తెలుగు, ఆంగ్లంలో కూడా ముద్రించేవారు. వీటి వ్యయం చాలా ఎక్కువ ఉంటోందని ఆర్థికశాఖ అధికారులు భావించారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత పెరిగింది. ఈ నేపథ్యంలో వాటి ముద్రణకు స్వస్తి పలికి ఖర్చు తగ్గించుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

## రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం

రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రాజెక్టులకు అడ్డుపడుతు న్నారంటూ రేవంత్ రెడ్డి నిన్న ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు రేవంత్ రెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధానాలకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారా? అని ప్రశ్నించారు.

## శ్రీశైలం, నాగార్జున సాగర్ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని ఉభయ తెలుగు రాష్ట్రాలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పంటల సాగును దృష్టిలో ఉంచుకుని నీటిని వినియోగించుకోవాలని చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలోని బోర్డు నిర్ణయించింది. ఈ బోర్డు సమావేశం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగింది.తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇతర ఇంజినీర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి వినియోగంపై ఈ సమావేశంలో చర్చించారు.మే నెలాఖరు వరకు తెలంగాణ రాష్ట్రానికి 63 టీఎంసీల నీరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, 55 టీఎంసీల నీరు అవసరమని ఆయా రాష్ట్రాలు కోరాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో వినియోగ మట్టానికి 60 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉంది. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు సూచించింది. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి పరిస్థితిని సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని తెలిపింది.

## చంద్రబాబు నాయుడును కలిసిన పీటీ ఉషా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష సమావేశమయ్యారు. 2029లో ఆంధ్రప్రదేశ్ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని ఆమెను కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వెల్లడించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పీటీ ఉషతో నూతన క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించినట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని తీసుకురావడంలో పీటీ ఉష సహకారం కోరినట్లు ఆయన పేర్కొన్నారు.అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## 9 గంటల పాటు పోసాని కృష్ణమురళిని ప్రశ్నించిన పోలీసులు

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి విచారణ ముగిసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆధ్వర్యంలో సుమారు 9 గంటల పాటు పోసానిని విచారించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం.విచారణ అనంతరం పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రైల్వే కోడూరు కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న హైదరాబాద్‌లో అరెస్టు చేసి, ఆంధ్రప్రదేశ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

## ఐక్యత కోసం మహాయజ్ఞం

- మొదటి పేజి తరువాయి

ఏకతాటిపైకి వచ్చిన తీరు అపారమైనదని ట్వీట్‌లో తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫొటోస్ లేజర్ లైట్ షోతో ఎంతో అద్భుతంగా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద జనసమూహమైన మహా కుంభమేళా, మహా శివరాత్రి నాడు ప్రయాగ్‌రాజ్‌లో ముగిసింది. చివరి రోజున, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించి ఓ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. పండుగ సందర్భంగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద 66.21 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దేశ రాజకీయ నాయకులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులతో సహా ప్రపంచ నలుమూలల నుండి ప్రజలు పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ఉమ్మడి కృష్ణా–గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఈరోజు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు (పీడీఎఫ్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (కూటమి) మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకొనున్న 2022 మంది టీచర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,** టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈ రోజు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల మరియు పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి డ్రోన్ సర్వే తో మాస్టర్ ప్లాన్.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 27,** జిల్లాలో పాల్వంచ మున్సిపల్ పరిధిలో డ్రోన్‌తో సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తునట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌కు పూజ చేసి సర్వేను కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారవుతున్నదని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యమన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సాయంతో పాల్వంచ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం పాల్వంచ మున్సిపాలిటీ సెలెక్ట్ చేసినట్లు తెలిపారు.

జిల్లాలో మొట్ట మొదటిసారిగా పాల్వంచ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో పాల్వంచ పట్టణం అభివృద్ధి చెందుతుందని, చాల ఏండ్ల కింద రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే ఉపయోగ పడుతుందన్నారు. ఈ సర్వేలో ఉపగ్రహాలు మరియు డ్రోన్ల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంఠధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు.

ఈ మాస్టర్ ప్లాన్ ఆధారం చేసుకుని రాబోయే భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైందన్నారు. పట్టణాల అభివృద్ధి, పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి టీ సిపిఓ నెల్లూరి సత్యనారాయణ , పాల్వంచ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మరియు మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాని పరిశీలించిన ఏసిపి అమెందర్ రెడ్డి





**ఫిబ్రవరి 28 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన మెదక్ జిల్లా ఎసిపి అమందర్ రెడ్డి, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు

# సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్.

- అధికారులు, సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.
- సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా జిల్లా పోలీసులు రికవరీ చేసిన 170 మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితుల కు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయం లో తిరిగి వారి ఫోన్లను అప్పగించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించ బడినా, పోగొట్టుకున్నా వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడం లో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 27,** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో బూత్ నెంబర్ 22లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు.

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి.

**సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం.**

**మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే.**

**సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు.**

**సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరాముక్కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జిలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకు నేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.




# కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి.

- భద్రాచలం లో పోస్టర్ ఆవిష్కరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,** కామ్రేడ్ రవన్న రాయల సుభాష్ చంద్ర బోస్ 9వ వర్ధంతి రాష్ట్ర సభ మార్చి 9న ఖమ్మంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పార్టీ మరియు రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఇందులో పలువురు మేధావులు పార్టీ నాయకులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించనున్నారు ఇందులో జిల్లా డివిజన్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె. రంగా రెడ్డి విజ్ఞప్తి చేశారు. సభ ప్రచార నిమిత్తం ప్రసరించిన పోస్టర్ను భద్రాచలంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నాయకుల ఆవిష్కరించారు.

కామ్రేడ్ రవన్న విద్యార్థి దశ నుండి 1969లో డిగ్రీ చదువుని వదిలేసి విప్లవ ఉద్యమంలో పని చేశారు. క్రమశిక్షణ గల ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేస్తూ 2016 మార్చి 9న మరణించారు. ఆయన భారత దేశంలో మారుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక మార్పులకు తగిన విధంగా పంథా ఉండాలని భావించిన నాయకుడు రవన్న పిడివాది కాదు మార్క్సిజం సుజనాస్కమైనదని నమ్మినవాడు. అలాంటి నాయకుడు నేడు లేకుండా విప్లవ ఉద్యమానికి తీరని లోటు ఇట్టు లోటును అధికమిద్దాం తను చూపిన నేటి మాస్ లైన్ పందాలు పురోగమిద్దాం ఇంతట ప్రాధాన్యత గల సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కె .కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్ అన్న ,భీమరాజు దేవా, ఉదయ, చుక్కయ ,ముఖేష్ సుజాత ,సరళ ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా ముగిసిన శ్రీ అన్న పూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి మహాశివరాత్రి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)ఫిబ్రవరి 27,** శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవములను పురస్కరించుకొని గురువారం చివరి రోజు మూలమంత్ర హోమములు, జయాధి హోమము, మహాపూర్ణాహుతి, అనంతరం చూర్ణోత్సవము, వసంతోత్సవము, త్రిశూలస్నాములు, ధ్వజవరోహణము, తీర్థప్రసాద వినియోగము చేయబడినవి. అదేవిధంగా గురువారమును పురస్కరించుకొని శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి ఉత్సవములు ఖమ్మంకు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఋత్వికులచే మరియు దేవస్థాన అర్చకులచే నిర్వహించబడుచున్నవి. సాయంత్రం 6 గంటలకు విష్ణ్వేశ్వరపూజ, పుష్పయాగ శయనోత్సవము, డోలోత్సవము అనంతరం దంపతి తాంబూలం తీర్థప్రసాద వినియోగంతో ఉత్సవములు ముగియనున్నాయి.

# గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ( ప్రతినిధి సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**లక్ష్మీదేవి పల్లి మండలం పునుకోడు చెలక గ్రామ పంచాయతీ పరిధిలోని చింతల మేది మరియు మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవనస్థితిగతులను వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకునుటకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిల తో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం మరియు స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య మరియు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను మరియు త్రాగునీరు మరియు మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున



చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు మరియు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతి రావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో ఇదేమి వెట్టి చాకిరి.

- ఐఎఫ్ టీయు నాయకులు మంగీలాల్ ఆగ్రహం.
- ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ తీరు మార్చుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**
ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో ఇదేమి వెట్టి చాకిరీ అని గర్డులతో సెక్యూరిటీ డ్యూటీ కాకుండా ఇతర పనులు చెప్పడం ఏమిటని ఐ ఎఫ్ టి యు నాయకులు మంగీలాల్ ఏరియా సెక్యూరిటీ అధికారిని ప్రశ్నించారు. మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ (ఏఎస్ఓ) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. గురువారం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో డ్యూటీ కి భిన్నంగా వెట్టి చాకిరి పనులు చేపిస్తున్న క్రమంలో పి వీరభద్రం అనే కాంట్రాక్ట్ కార్మికుడికి గతంలో ఆపరేషన్ అయి ఉన్న పొట్ట భాగం పగిలి రక్తం స్రావం సన్నివేశం అందరిని కలచి వేసిందన్నారు.సమాచారం తెలుసుకున్న ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ హటవుటిగా సింగరేణి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని బాధిత సెక్యూరిటీ గార్డ్ వీరబాబుని పరామర్శించారు. వీరబాబుకు మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని సింగరేణి అధికారులను కోరారు. అతను కోలుకునే వరకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నేపద్యం లో అక్కడే వున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ కష్టాలను ఏరియా సేఫ్టీ అధికారి వేదిస్తున్న తీరు చెప్పుకుని కన్నీరు మున్నీరయ్యారని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వీరబాబు కి పూర్తి ఆరోగ్యం కుదుట పడే వరకు పూర్తి ఏఎస్ఓ గారే బాధ్యత వహించాలని. సెక్యూరిటీ గార్డుల పట్ల ఆయన తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. లేదంటే ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు రామ్ అవతార్, భరత్, వీరబాబు, సుధాకర్, రాజేష్, శ్రీకాంత్ జై నరసింహారావు గుత్తుల శ్రీను, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాన్స్ లో అదరగొట్టిన కూసాన నౌమిక.



**అభినందనలు తెలిపిన కుసాన వీరభద్రం దంపతులు .**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**చుంచుపల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీ నందుగల బిల్డింగ్ బ్లాక్స్ హై స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబు క్యాంప్ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం దంపతుల కుమారుడైన నరేంద్ర కుమార్ దంపతుల కుమార్తె నౌమిక డాన్స్ పర్ఫామెన్స్ లో అదరగొట్టింది . విద్యార్థుల తల్లిదండ్రులకు డాన్స్ పర్ఫామెన్స్ ఆకట్టుకుంది . దానితోపాటు పాఠశాలలో బెస్ట్ స్టూడెంట్ అవార్డు కూడా గెలుచుకుంది . ఈ సందర్భంగా పాప తాతయ్య కూసాన వీరభద్రం దంపతులు ఆమెను అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# ఎంపీ వద్దిరాజు తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్ట దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర విజయలక్ష్మీ పుణ్య దంపతులు గురువారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలు, భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు చేశారు, కొబ్బరి కాయలు కొట్టారు. వేద పండితులు ఎంపీ రవిచంద్ర ను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే, వారు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎంపీ రవిచంద్ర.**

తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఎంపీ వద్దిరాజు శ్రీవెంకటేశ్వర స్వామి తో పాటు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను వేడుకున్నారు.

# వందరోజుల క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరం లో 100 రోజుల టిబి అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా రామవరం ఎస్సీబీ నగర్ ఏరియాలో యు పి హెచ్ సి రామవరం రామవరం వారు టిబి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి టి.బి.హెచ్.వి ఎం కృష్ణవేణి పబ్లిక్ హెల్త్ మేనేజర్ వి .శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్రింది లక్షణాలు వుంటే టిబి అనగా క్షయ వ్యాధి వున్నట్టుగా చెప్పవచ్చు అని ప్రజలకు తెలియ చేశాము. ముఖ్యంగా షుగర్ వున్న వాళ్లు ఈ పరీక్షలను చేయించు కోవాలని తెలియజేశారు. 2 వారాల కు పై బడి దగ్గు వస్తున్న / అప్పుడు తెమడ పడుతున్న/ఆ తెమడ లో రక్తం పడుతున్నా లక్షణాలుగా గుర్తించాలి. రాత్రిళ్ళు చలితో జ్వరం వస్తున్న ,ఆకలి లేకపోయినా, బరువు తగ్గుతున్నా,దగ్గినప్పుడు చాతి నొప్పి వస్తున్న,నీరసము గా వుంటున్నా క్షయ వ్యాధి సోకినట్టుగా గుర్తించవచ్చని ఈ పై లక్షణములు వుంటే వాళ్లకు క్షయ వున్నట్లు గా ఊహించవచ్చు అని తెలియ చేశాము.తప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.అటులనే ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శ్రీనివాసరావు(పబ్లిక్ హెల్త్ మేనేజర్) మాట్లాడుతూ తప్పనిసరిగా ఎండల్లో వెళ్లాల్సివస్తే తలకు క్యాప్ గాని ధరించాలి అని (లేదా)గొడుగును వెంట తీసుకొని వెళ్ళాలి అని/ ఒక వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవాలి అని/ మసాలా ఫుడ్, కారాలు ఎక్కువ ఉన్న ఫుడ్ నూనె వస్తువులు ఎక్కువగా తినకూడదు అని/ నీళ్లు ఎక్కువగా తాగాలి అని / ఎక్కువగా తెల్లని (లేదా)కాటన్ దుస్తులు ధరించాలని తెలియ చేయటం జరిగింది. ఒకవేళ ఎండలో వెళ్లాల్సి వస్తే ఉదయం 10 లోపే బయటికి వెళ్లి వచ్చేయాలి అని (లేదా) సాయంత్రం 4.30 తర్వాతనే బయటికి వెళ్లాలని తెలియజేశాము. ముఖ్యంగా గర్భిణీస్త్రీలు, పసిపిల్లలు, ముసలివారు, బాగా అనారోగ్యంగా వున్న వ్యక్తులు ఎండాకాలంలో ఎక్కువగా బయట తిరగకూడదు అని తెలియజేయడం జరిగింది. అటులనే కూల్ డ్రింక్స్, కాఫీ'లు యెక్కువగా తాగకూడదని, నీరు,కొబ్బరి నీరు ఎక్కువ తాగాలని, మజ్జిగ కూడా త్రాగాలని , సీజనల్ ఫ్రూట్ లు తినాలని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి,సుస్మిత ఏఎన్ఎంలు నాగమణి ఏ డబ్ల్యు టి భవాని (ఆశా)మొదలగువారు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్బంగా శివాలయం వద్ద అన్నదానం



**ఫిబ్రవరి 28 ( సీకే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని చందాయి పేట్, రాంపూర్, చిన్న శివనూర్, బోనాల, ఉల్లితిమహీపల్లి,ఉన్న శివాలయం దగ్గర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లోరాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్,చందాయి పేట్, మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్, నగేష్ గుప్తా, యాదగిరి, బుడ్డ ప్రదీప్, సత్యనారాయణ, దాత్రిక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మహా కుంభమేళాలోనీ త్రివేణి సంగమం లో పవిత్ర స్నానం ఆచరించిన బరిగెల కుటుంబ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభమేళ త్రివేణి సంగమం నందు మహాశివరాత్రి నీ పురస్కరించుకొని పుణ్య పవిత్ర స్నానం ఆచరించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు,మహిళ సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ, బరిగెల భూపేష్ కుమార్, బరిగెల ప్రవీణ్ కుమార్ శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్,బరిగెల పద్మలత సాయి వర్ధిని, బరిగెల స్వామి పద్మ, దివ్య అనంతరం వారణాసి జిల్లాలోని కాశి విశ్వేశ్వరుని సన్నిధిలో దివంగత సిపిఐ రాష్ట్ర నేత బరిగెల సాయిలు కి పిండ ప్రధానం చేసి పవిత్ర స్నానం ఆచరించి శివయ్యను దర్శించుకున్నారు, ఆ తర్వాత అయోధ్య లో పవిత్ర స్నానం చేసి బాల రాముడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం లోని పంజాబ్ గడ్డ నివాసులు సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు గడ్డం ప్రసాద్ మల్లిక, అనిరుద్ సాయి, చింతల మల్లేష్ సుగుణ, రాకేష్, రాజ లక్ష్మి, రజిని,చింతల వరలక్ష్మి, ధనరాజ్ పావని, శివ, అఖిల,మండల మంజుల రేవంత్, పత్తి తరుణ్, గుర్రం నర్సమ్మ, వాకపల్లి శ్యామల పప్పీ రాధారపు రాధా, సోమేష్, సత్తిపండు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఊసే మరిచిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు....



**-అల్లాడి పౌల్ రాజ్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**స్థానిక అయ్యప్ప కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి మాల మహానాడు అధ్యక్షులు దేగల శివ అధ్యక్షత వహించటం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ.... భారత దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల అవుతున్న భద్రాచల నియోజక వర్గం లో ఉన్న ఎస్సీలకు పూర్తి స్వాతంత్రం రాలేదని, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు భద్రాచల నియోజకవర్గంలో జీవిస్తున్న ఎస్సీల పట్ల వివక్షత కనిపిస్తుందని అన్నారు. భద్రాచల పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అధికారుల పనితీరు అనుమానాలు కలిగిస్తున్నాయని, పదేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి కాకపోవడం ఎస్సీల సామాజిక అంశానికి భంగం కలిగేలా ఉందని అన్నారు. భద్రాచలంలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనితీరుపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నత ప్రభుత్వ అధికారులు స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. పక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శాంతి రాజు, సామేలు ,వంశీ, శివ, రామకృష్ణ నాని, చీకటి దశమ్ బాబు, శీను మురికి శీను , తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ న్ పరిశీలించిన అదనపు ఎస్పీ





**ఫిబ్రవరి 28 ( సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట, నార్సింగి మండలాల్లో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మందకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్సీ పట్టబద్దులు పోలింగ్ నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరే ఉన్నారు. చేగుంటలో పట్టబద్దుల పోలింగ్ కేంద్రం 4 గంటలకు అధికారులు క్లోజ్ చేశారు. రెండు నిమిషాలు ఆలస్యంతో ఇద్దరు ఓటర్లు వచ్చిన వారిని అధికారులు పోలింగ్ కేంద్రంలోకి అనుమ తించలేదు. టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు మంద కొడుగానే సాగింది. టీచర్ ఎమ్మెల్సీ 40 ఓట్లు గాను 39 ఓట్లు పోలయ్యాయి 99 శాతం ఓటింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాలను మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, సందర్శించి పరిశీలించారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి..

- మహిళల వేధింపులపై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం.
- జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,** మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళల కు చట్టాలపై అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాని కి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలోమహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నా రు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవనజ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. సేవాధికార సంస్థ ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారతసుప్రీం కోర్టు జారీచేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజ బాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 27,**

అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి27.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలి పాక గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో శ్రీ శ్రీ అన్నపూర్ణవిశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గుడి చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించినారు.

కళ్యాణ మహోత్సవంలో కమిటీ సభ్యులు ముద్దసాని జయసింహారెడ్డి ముద్దసాని మంజుల జడిగే వెంకన్న మొగిలి పాక పరశురాములు మరియు గ్రామ పెద్దలు ముద్దసాని రామచంద్ర రెడ్డి మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య గౌడు రఘుపతి రెడ్డి జైపాల్ రెడ్డి అంజిరెడ్డి నిషాకర్ రెడ్డి పాపయ్య నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయం చేసినారు.

# ప్రొద్దుటూరు గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 27.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన.

శ్రీ శ్రీ పర్వతావర్ధిని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవం,హెూమములు,అభిషేకములు, అర్చన కార్యక్రమమూలు, నిర్వహించి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినామని మీడియాతో, ఆలయ ధర్మకర్త లు గొల్లపల్లి ఇంద్రసేనారెడ్డి సోలిపురం శ్రీకాంత్ రెడ్డి పగడాల అశోక్ కుమార్.మాట్లాడుతూ.

ఈ దేవాలయం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని పురాతనలలో కూడా ఈ దేవాలయం గురించి మనం చదువుకున్నామని భక్తి శ్రద్ధతో పూజలు చేస్తే అనుకున్న పనులు నెరవేరుస్తాయని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ నమ్మకం భక్తులలో కలిగి ఉన్న దేవాలయంఅని అన్నారు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమంలో సోలిపురం శ్రీకాంత్ రెడ్డి ఆలయ ధర్మకర్త గొల్లపెల్లి ఇంద్రసేనారెడ్డి పగడాల అశోక్, కుమార్ ,మరియు ఆలయ కార్యవర్గ సభ్యులు.

పెద్దబోయిన శంకరయ్య బత్తుల నరసింహ గరిసె చిన్న కిష్టయ్య పెద్ద బోయిన అభిరాం దుబ్బ రామకృష్ణ వెంకటగల్ల గణేష్, పొద్దుటూరు లక్ష్మీనరసయ్య నిర్మల దేవి, మరియు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 27,**

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973 మరియు మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94% గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మద్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకట్టుకున్న కాంగ్రెస్ నేత వడ్డే రామారావు మనవరాలు నృత్య కళా ప్రదర్శన..





వరంగల్ వేయి స్తంభాల గుడిలో భరతనాట్యం చేసిన చిన్నారి ళితసాయిశ్రీ..

**తల్లాడ ఫిబ్రవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత వడ్డే రామారావు మనవరాలు భరతనాట్యంలో అదరగొట్టింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ లోని వేయి స్తంభాల గుడి వద్ద భరతనాట్యం ప్రదర్శించడంతో ఎంతో ఆకట్టుకొని బహుమతి సాధించింది. రామారావు కూతురు నిహారిక, కృష్ణారావు దంపతుల కుమార్తె లిఖిత సాయి శ్రీ ఖమ్మంలోని ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. చిన్ననాటి నుండి భరతనాట్యంలో తనదైన శైలిలో ఎంతగానో రాణిస్తుంది. పండగ సందర్భంగా వరంగల్ లో ప్రదర్శనకు ఎంపిక కావడంతో ఆ చిన్నారి అక్కడ ప్రదర్శించిన భరతనాట్యం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని ప్రముఖులు అభినందించి బహుమతులను పంపిణీ చేశారు. చిన్నారి నృత్యాన్ని తాత, అమ్మమ్మతో పాటు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులందరూ ప్రదర్శనను తిలకించారు. చిన్నతనంలోనే మంచి కళాభినయంతో ప్రదర్శించడం పట్ల ప్రముఖులతోపాటు పలువురు అభినందనలు చిన్నారిని అభినందించారు. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా చిన్నారిని అభినందనలు తెలిపారు.

# దళిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ యువనేత నారపోగు వెంకట్..

- గొల్లగూడెంలో బాధిత కుటుంబాలకు 35వేలు ఆర్థిక సాయం..
- వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ యువకులు, బాధిత కుటుంబాలు..



**తల్లాడ ఫిబ్రవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్నా అన్న స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ యువనేత, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వగ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు నేనున్నానని అండగా ఉండి ఆపద్బాంధవుడయ్యాడు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ దేవ సహాయంకు 10వేలు, తడికమళ్ళ ప్రవీణ్ కు 10వేలు, తోటపల్లి సాయమ్మకు 10వేలు, ఇస్నేపల్లి వరమ్మకు 5వేలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం గ్రామంలో దళిత కుటుంబాలను పరామర్శించి, ఆయన తన వంతు సాయంగా నగదును అందించారు. గ్రామ మాజీ సర్పంచిగా విధులు నిర్వహించటంతో పాటు ప్రస్తుతం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రధాన అనుచరుడుగా హైదరాబాదులో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తల్లాడ మండలానికి, స్వగ్రామానికి వచ్చినప్పుడల్లా సేవా కార్యక్రమాలు చేస్తూ జన్మభూమికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇటీవల గ్రామంలో అయ్యప్ప పడిపూజకు 50 వేలు, దళితుల సభకు సుమారు 2లక్షల రూపాయలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఇబ్బందులు పడటంతో గ్రామస్తులు తనకు తెలియజేయడంతో స్పందించినట్లు తెలిపారు. తల్లాడ మండలానికి, గ్రామానికి ఎప్పుడు తన సేవలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, సాధం మల్లయ్య, పగిడిపల్లి గోపయ్య, లక్ష్మణ్, గొల్లమందల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్నారుగూడెం సాయిబాబా దేవాలయంలో అన్నదానం..





హాజరుకానున్న ఎమ్మెల్యే రాగమయి

**తల్లాడ ఫిబ్రవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా శు క్రవారం 28వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత రెండు రోజులుగా బాబావారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజ, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరవుతారని తెలిపారు. భక్తులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పులిగిల్ల గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా హరినామంతో పోటెత్తిన భక్తులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 27.**

భక్తులు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పులిగిల్ల గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీరాముని గుట్టపై వెలసిన రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో.

కమిటీ సమక్షంలో శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. వచ్చిన భక్తులు హర హర శంభ అంటూ మార్మోగిన శివాలయంలో, కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు ఎం శ్రీధర్ రెడ్డి కళ్యా%శీ% సుదర్శన్ రెడ్డి నాగేల్లి కృష్ణమూర్తి నాగేందర్ రెడ్డి కొలను సత్తిరెడ్డి నక్కల సత్తిరెడ్డి కోమటిరెడ్డి ఇంద్రారెడ్డి మాజీ సర్పంచి జక్క వెంకట్ రెడ్డి పైల గణపతి రెడ్డి కొలను రాంరెడ్డి,పాశం స్వామి జక్క దామోదర్ రెడ్డి కోమటిరెడ్డి అనంతరెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసినారు.

## రెండు బైకులు ఢీ కొన్నీ ఒకరు పరిస్థితి విషమం



**ఫిబ్రవరి 27 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ సోమ్లా తాండకు చెందిన గూగుల్ లాలు, వయస్సు (40) మెదక్ నుండి చేగుంటకు వస్తున్న సమయంలో రెండు బైకులు ఢీ కొట్టుకొని గూగుల్ లాలు, తనకు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం , అక్కడికి చేగుంట పోలీసులు చేరుకొని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఎన్నికల సరళిని పరిశీలించిన, చెరుకు శ్రీనివాస్ రెడ్డి

- ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సపోర్ట్ చేసిన పియుఆర్టియు టీచర్స్






**ఫిబ్రవరి 28 ( సీ కే న్యూస్) చేగుంట** :మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఏసీపీ మహేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు అంజిరెడ్డి పర్శిలించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు తెలిపిన పిఆర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, కార్యదర్శి తిరుపతి రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు చల్ల రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి శంకర్, విజయసారెడ్డి,ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ, ఓబీసీ, ఎస్సీ సెల్, కిసాన్ సెల్, ఫిషర్ మేన్, యూత్ అధ్యక్షుడు వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## 100% పోలింగ్ నమోదు చేసుకున్న తల్లాడ మండలం




**తల్లాడ ఫిబ్రవరి 27 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగువెల్లి నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు తల్లాడ రింగ్ సెంటర్లో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ లాల్ సయ్యద్ తాళ్లూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఎన్నికల పోలింగ్ ను ముగించారు

ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి అత్యంత ఉత్సాహభరిత వాతావరణం లో 100% పూర్తి చేసారు.అంటే 37 మంది ఓటర్ల గాను 37 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు

లిఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీ నాగమల్లేశ్వరరావు రామదాసు టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు వడ్డే వెంకటేశ్వరరావు మండల నాయకులు బి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లిఅదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ శిబిరాన్ని సందర్శించి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఎస్వీ రాఘవులు గుంటుపల్లి వెంకటయ్య సత్తెనపల్లి నరేష్ సంఘీభావం తెలియజేసినారు

# న్యాయవాదుల నియంత్రణకే అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్ 2025.


**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 27.**
ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'అడ్వకేట్ ఎమెండ్మెంట్ బిల్లు 2025' బిల్లు పూర్తిగా అడ్వకేట్ల హక్కులను హరించే విధంగా ఉండడమే గాక న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని తీసివేసే విధంగా ఉందిఅని, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ, న్యాయ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారని అన్నారు.
బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్లుగా ముగ్గురు కేంద్ర ప్రభుత్వం నియమించేవారు ఉండాలనే సవరణ బార్ కౌన్సిల్ పైన కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కిందకే వస్తుంది. కేంద్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సదరు చట్టంలోని నిబంధనలకు సంబంధించిన నియమాలను అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వవచ్చును అనే సవరణ కూడా బార్ కౌన్సిల్ మీద కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందకే వస్తుంది. అభ్యంతరకర మనీ ఆయన అన్నారు.
ఎవరైనా అడ్వకేట్కి మూడేళ్ళ శిక్ష పడి, హైకోర్టు గానీ సుప్రీంకోర్టు గానీ శిక్షను ఖరారు చేసినట్లయితే అతని బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు అవుతుంది అనే సవరణ చాలా కఠినంగా ఉంది. ఇంతటి కఠిన నిబంధన ఇతర వృత్తులలో ఉన్నవారికి గానీ, రాజకీయ నాయకులకు గానీ లేకపోవడం గమనార్హం.
అలాగే ఏ అడ్వకేట్ అయినా మూడేళ్ళ శిక్ష ఉన్న నేరాలలో శిక్ష పడినా లేదా విచారణ ఎదుర్కొంటున్నా, అతను బార్ కౌన్సిల్ మెంబరుగా పోటీ చేయడానికి అనర్హుడు అనే సవరణ అభ్యర్థుల పైన తప్పుడు కేసులు బనాయించడానికి అవకాశం కల్పించేదిగా ఉంది. ఇది బార్ కౌన్సిల్ ఎన్నికలలో హింసకు దారి తీస్తుంది. అడ్వకేట్స్ కోర్టులు బాయ్కాట్ చేయడం, కోర్టు వర్క్ చేయకుండా దూరంగా ఉండటం వంటివి చేయకూడదు అనే సవరణ పూర్తిగా అడ్వకేట్ల హక్కులకు భంగకరం, ప్రజాస్వామ్య విరుద్ధ మనీ ఆయన అన్నారు రాబోయే కాలంలో అడ్వకేట్లకు విరుద్ధంగా ఉన్నటువంటి వాటిని వెంటనే తీసేయకపోతే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనీ ఆయన అన్నారు
ఈకార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, పాల్వంచ జగితయ్య తడక మోహన్ సహాయ కార్యదర్శి బొల్లేపల్లి జీసస్ శ్రీనివాస్ కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేళ ముక్కంటికి తీరని అవమానం...

- ఫ్లెక్సీలో మూడు కాళ్లు మూడు చేతులు...
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు...

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 సీకే న్యూస్**
మహాశివరాత్రి వేళ ప్రతి ఏటా శ్రీకాళహస్తిలో భక్తులకు అవమానం జరిగేది. అయితే ఈసారి ముక్కంటికే అవమానం జరిగింది. పట్టణంలోని ఒక వ్యాపార సంస్థ ఆలయ బిక్షాల గాలిగోపురం వద్ద భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసింది. అయితే ఈ ఫ్లెక్సీలో పరమశివుడికి మూడు కాళ్లు, మూడు చేతులు ఉన్నట్టుగా ఏర్పాటు చేయడం వివాదంగా మారింది. దీనిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరమశివుడికి మూడు కళ్ళు ఉంటాయని పురాణాల్లో చెబుతారు తప్ప మూడు కాళ్లు, మూడు చేతులు ఉన్నట్లు ఎక్కడా లేదు. అయినా ఆ వ్యాపార సంస్థ పరమశివుడిపై భక్తితో ఏర్పాటు చేసిందో లేక అవమానించాలని ఏర్పాటు చేసిందోనని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని కూడా డిమాండ్ చేశారు...




# శ్రీకాళహస్తిలో రథోత్సాహం...






- భారీ సంఖ్యలో భక్తులు...
- మహిళల నగలు చోరీ...

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 సీకే న్యూస్** ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులు గురువారం శ్రీకాళహస్తిలో రథాలపై ఊరేగి భక్తులను కనువిందు చేశారు. ఉత్సవ మూర్తులను రథాలపై ఏర్పాటు చేసి ఉత్సవం ప్రారంభించారు. స్వామి అమ్మవార్లకు జరిగిన పూజలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి వారి రథాన్ని, జై కాళీ జై భద్రకాళి అంటూ అమ్మవారి రథాన్ని భక్తులు లాగుతూ ఉత్సవంలో పాల్గొన్నారు. భక్తులు ఉప్పు మిరియాలు రథాలపై చల్లి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా స్వామివారి ప్రధాని తీసుకెళ్లి నగరివీధిలో ఏర్పాటు చేసిన తర్వాత అమ్మవారి రథాన్ని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా మహిళల మెడలోని బంగారు నగలు చోరీకి గురయ్యాయి. రథోత్సవం జరిగిన సందర్భంలో ప్రధాన వీధుల్లోకి ద్విచక్ర వాహనాలు నాలుగు చక్రాల వాహనాలు రాకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. రథోత్సవం ప్రారంభం అయిన తర్వాత బాపూజీ వీధిలో వాహనాలను అనుమతిస్తారు. అయితే ఈసారి ఆ విధంగా జరగలేదు. రథాలు నగరివీధిలోకి వెళ్ళిన తర్వాత నెహ్రూవీధిలో వాహనాలను అనుమతించేవారు. అయితే ఉత్సవం పూర్తయ్యే వరకు బారికేడ్లను అడ్డుగా పెట్టడంతో వాహనదారులు అవస్తలు పడ్డారు. రథోత్సవం సందర్భంగా పలువురు అన్నదానం నిర్వహించారు. యుటిఎఫ్, ఎస్టియు, బేరి వైశ్యులు, రాజస్థాన్ యువక మండలి, విక్రమ్ కళాశాల పూర్వ విద్యార్థులు అన్నదానం కార్యక్రమాలు చేశారు



## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే డా"చదలవాడ





**ఫిబ్రవరి 27 సీకే న్యూస్** నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రాష్టంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను కొనసాగించే విధంగా పట్టభద్రులు అలోచించి తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# సోషల్ ఇన్ ఫ్లూయెర్స్ కు దిమ్మ తిరిగే షాక్...

సోషల్ మీడియాలో లక్షలాది ఫాలోవర్స్, సబ్ స్క్రైబర్స్ ఉన్న వాళ్లు తాము ఏది చేసినా చెల్లుతుంది అనుకుంటున్నారు. ఆడిందే ఆట పాడిందే పాట.. అడిగేవారు ఎవరూ లేరనుకుంటున్నారు. రాత్రికి రాత్రే ఫుల్ డబ్బులు సంపాదించాలనుకుంటున్నారు. అందుకే బెట్టింగ్ యాప్స్ ను గేమింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నిజానికి ఏపీ, తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ పై బ్యాన్ ఉంది. అయినా సరే ఈ బ్యాన్ మమ్మల్ని ఏం చేస్తుందని అనుకుంటున్నారు. ఎవరికీ బెదిరేదే లేదనుకుంటున్నారు. సీన్ కట్ చేస్తే ఇదీ లోకల్ బాయ్ నాని పరిస్థితి. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తూ అరెస్టై రిమాండ్ లో ఉన్నాడు.చిన్న గేమ్ ఆడండి.. చిటికెలో సంపాదించండి. బెట్టింగ్ ఆడేందుకు మేమే మొదట డబ్బులు వేస్తాం. డోంట్ వర్రీ.. ఆడండి సంపాదించండి. ఇవీ ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఓపెన్ చేసినా ఫాలోవర్లు ఎక్కువగా ఉన్న వారు చేస్తున్న పని. ఈజీ మనీకి అలవాటు పడి.. జనాలందరినీ ఈ రొంపిలోకి దింపే ప్రయత్నాలు ఇటీవల పెరిగిపోయాయి. యూట్యూబ్, ఇన్ స్టా, ఈః, గూగుల్ నుంచి వచ్చే డబ్బులతో సంతృప్తి పడకుండా.. జనాలను ఆన్ లైన్ బెట్టింగ్ లకు, గేమింగ్ లకు, గ్యాంబ్లింగ్ లకు, డేటింగ్ లకు అలవాటు చేస్తున్నారు. తాజాగా లోకల్ బాయ్ నాని అరెస్ట్ తో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ఆటలు ఇక సాగబోవని రుజువైంది.రండి వచ్చి ఆడండి.. అంటూ తలా కొంత మొత్తం ముందే ఇచ్చి ఇష్టంలేని వారిని కూడా ఈ కూపంలోకి లాక్కురావడం వేరు. రెండింటికీ చాలా తేడా ఉంది. బలవంతంగా ఈ ఆన్ లైన్ బెట్టింగ్ లోకి దింపే బ్యాచులు ఎక్కువవుతున్నాయి. సోషల్ మీడియాలో ఏది చూసినా అయితే బెట్టింగ్.. లేదంటే డేటింగ్ యాప్స్ ప్రమోషన్ చేసే వాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. లోకల్ బాయ్ నాని విశాఖకు చెందిన యూట్యూబర్. చేపలు పట్టడం వృత్తి. అవే సముద్రం వీడియోలు తీస్తూ జనంలో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. కానీ ఈ మధ్య బెట్టింగ్ ప్రమోషన్స్ షురూ చేయడంతో అది సజ్జనార్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆ వీడియోను ట్యాగ్ చేస్తూ మీరు డబ్బు సంపాదించుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని, ఇవేం దిక్కుమాలిన పనులు అంటూ పోస్ట్ పెట్టారు. ఇప్పటికైనా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లను ఆపండి అంటూ ట్వీట్ చేశారు సజ్జనార్. ఈ పోస్ట్ వైరల్ కావడంతో యూట్యూబర్ లోకల్ బాయ్ నాని రియాక్ట్ అయ్యాడు. కానీ అప్పటికే సమయం మించిపోయింది. ఇకపై బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయనని, ప్రమోట్ చేస్తే సోషల్ మీడియా నుంచే శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పాడు నాని. ఈయనలో మార్పు వచ్చినందుకు సజ్జనార్ ప్రశంసించారు కూడా.సోషల్ మీడియా ముసుగులో ఏది చేసినా చెల్లుతుందని చాలా మంది అనుకుంటున్నారు. లక్షల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న వారి సంగతి చెప్పక్కర్లేదు. యూట్యూబ్, గూగుల్, పెయిడ్ ప్రమోషన్స్, అఫిలియేట్ మార్కెటింగ్ ఇలా రకరకాల రూపాల్లో సోషల్ మీడియా నుంచి డబ్బులు వస్తున్నా.. చాలా మంది సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు ఇంకా అత్యాశకు పోతున్నారు. ఎక్కువ కమీషన్లు వచ్చే పనులు చేస్తున్నారు. ఏపీ తెలంగాణలో ఆన్ లైన్ బెట్టింగ్స్, గేమింగ్స్ బ్యాన్ ఉన్నా సరే.. నిస్సిగ్గుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. రండి ఆడండి గెలుచుకోండి అంటున్నారు. తీరా చూస్తే మొదట్లో బాగానే డబ్బులు వస్తుంటాయి.రైట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల విషయానికి వద్దాం. కొందరు ట్రావెలింగ్ చేస్తూ లశ్రీనీణబ పెడుతున్నారు. ఇంకొందరు తాము చేసే పనులనే వీడియోలుగా తీసి పెడుతున్నారు. ఒక్కొక్కరికి ఒక్కో ట్యాలెంట్ ఉంది. అయితే ఇందులో కొందరు చాలా తెలివి మీరుతున్నారు. ఈ డబ్బులు సరిపోవడం లేదని ఎక్కువ కమీషన్లు ఇచ్చే ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్స్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. షార్ట్ ఫిల్మ్ పెడుతున్న వారైతే డేటింగ్ యాప్ లను పరిచయం చేస్తున్నారు. ఫుల్ సెక్యూరిటీ అంటున్నారు.

కుటుంబాలను నాశనం చేసేందుకు ఇదే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ప్రత్యక్షంగానే కారణమవుతున్నారు. జనాల చావులకు కారణమవుతున్నారు. ఎవరు చస్తే మాకేంటి అనుకున్న ధోరణితోనే పరిస్థితి ఇక్కడిదాకా వచ్చింది. ఇకపై ఆటలు సాగబోవంటూ పోలీస్ డిపార్ట్ మెంట్ స్ట్రాంగ్ గానే వార్నింగ్ ఇస్తోంది. అంతే కాదు.. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయొద్దంటూ మరికొందరు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు ఎంత ప్రయత్నించినా వర్కవుట్ కావడం లేదు.ప్రభుత్వాలు ఒకవైపు ఆన్ లైన్ బెట్టింగ్ లను కట్టి చేస్తుంటే.. ఇంకోవైపు ఈ సోషల్ కేటుగాళ్లు రెచ్చిపోతూ ప్రమోట్ చేస్తూ అందరినీ అందులోకి లాగుతున్నారు. ఈః, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ ఇలా ఏది ఓపెన్ చేసినా ఇవే పనికిమాలిన ప్రమోషన్లు కనిపిస్తున్నాయి. ఇక చూస్తూ ఊరుకోబోమని పోలీసులు డైరెక్ట్ గానే వార్నింగ్స్ ఇస్తున్నారు. ఇది వరకు ఇలా బెట్టింగ్స్ ప్రమోట్ చేసిన వారి వీడియోలు, వారి వివరాలు సేకరిస్తున్నారు. తాము లక్షలకు లక్షలు సంపాదించామని ఫేక్ వీడియో తీసి పెడుతుంటారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను సోషల్ మీడియా వరకే ఆపేయాలి. ఆ ఫాలోయింగ్ అక్కడివరకే ఉండాలి. తప్పుదోవ పట్టించే వారు చెప్పే విషయాలను నిజజీవితం లోకి తీసుకుంటే మొదటికే మోసం వస్తుందన్నది గ్రహించాలి.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రోవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

## వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

## ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

## టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



భూమి పెడ్నేకర్ యొక్క ఫ్యాషన్ యొక్క అధునాతనత

AWE

# అనన్య పొట్టి ఫ్రాకు సొగసు చూడతరమా?



నటుడు చంకీ పాండే నటవారసురాలిగా అనన్య పాండే కెరీర్ ప్రారంభించినా కానీ తన హార్డ్ వర్క్ ప్రతిభను నమ్ముకుని పరిశ్రమలో ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది. %–%లైగర్%–% చిత్రంతో ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, బ్యాక్ టు బ్యాక్ మంచి విజయాలను అందుకుంది. సీఆర్‌టిఎల్, కాల్ మీ బే వెబ్ సిరీస్ లలో నటిగా నిరూపించింది. అనన్య పరిణతి చెందిన నటనతో ఆకట్టుకుంది.

మరోవైపు అనన్య నిరంతర ఫోటోషూట్లు యూత్‌లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. తాజాగా వోగ్ కవర్ షూట్ నుంచి కొన్ని ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతున్నాయి. షార్ట్ బ్లాక్ గౌనులో థై అందాలను ఎలివేట్ చేస్తూ అనన్య ఇచ్చిన ఫోజు చూపరులను కట్టి పడేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.చిన్నప్పుడు అనన్య పాండే – సుహానా ఖాన్ అమెరికాస్ నెక్ట్స్ టాప్ మోడల్ వంటి రియాలిటీ టీవీ సిరీస్‌లను కలిసి చూశారు. నేటికీ ఆ ఇద్దరూ పార్టీల్లో కలుస్తారు. నటీమణులు అయ్యాక మరింత క్లోజ్ గా మారారు. నేను నేనేనా? చాలా మారిపోయానని ప్రజలు అనుకుంటున్నారు అని తాజా ఫోటోషూట్ పై అనన్య స్వయంగా వ్యాఖ్యానించింది.

ఫోటోషూట్ల పరంగా అనన్య ప్రయోగాలకు యువతరం ఫిదా అయిపోతోంది. ఓవరాల్ గా అనన్య లుక్ కి మంచి మార్కులే పడ్డాయి.. ఈ కొత్త రూపంపై ఒక రేంజులో కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. మతి పోగొడుతున్న అనన్య పొడుగు కాళ్ల సౌందర్యంపై యూత్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. అనన్య పొట్టి ఫ్రాకు సొగసు చూడతరమా? అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు



ఖుషీ కపూర్ ప్రతి సందర్భానికి గ్రేస్ తెస్తుంది

# రుక్మిణిని ఆపడం కష్టమే ఇక..!



కన్నడ భామలకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ మొత్తం షేక్ చేస్తున్న రష్మిక మందన్న కూడా కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ లో పాపులర్ అయ్యాకే పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకుంది. రష్మిక దారిలోనే మరికొంతమంది హీరోయిన్స్ టాలీవుడ్ బాట పడుతున్నారు. అందులో తన క్యూట్ లుక్స్ తో ఆల్రెడీ తెలుగు ఆడియన్స్ మనసులు కాజేసిన రుక్మిణి వసంత్ కూడా ఉంది. కన్నడలో సప్త సాగర దాచె ఎల్లో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమా తెలుగు వెర్షన్ సప్త సాగరాలు దాటితో మెస్మరైజ్ చేసింది. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా రుక్మిణికి మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. ఐతే అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తుండగా సైలెంట్ గా నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే అది ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఇక లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని టాక్. ఎన్టీఆర్ నీల్ సినిమాకు రుక్మిణి దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే లెక్క.

ఐతే అమ్మడు ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనేలా ఉంటుందని చెప్పొచ్చు. రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ చెయిర్ మీదే కన్నేసినట్టు తెలుస్తుంది. తారక్ తో ఛాన్స్ అది కూడా ప్రశాంత్ నీల్ సినిమా కాబట్టి సినిమా ఎలా లేదన్నా అదరగొట్టేస్తుందని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం రుక్మిణి కోసం తెలుగు దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది.

ఎన్టీఆర్ సినిమా పూర్తయ్యే దాకా వేరే సినిమా చేసే ఛాన్స్ లేదు. అందుకే రుక్మిణి మరో సినిమా సైన్ చేయలేదని తెలుస్తుంది. ఐతే తారక్ సినిమా పూర్తై రిలీజ్ అయితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ యూత్ అంతా అమ్మడి మాయలో పడిపోగా ఎన్టీఆర్ సినిమాతో టాప్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చినట్టే అని సౌండ్ చేయాల్సిందే అని చెప్పొచ్చు.